ఆదివారం

ప్రజాశక్తి

మార్చి 31, 2002

నగరవాసులను తట్టిలేపిన జానపదుల గుండె చప్పుళ్ళు

హ్యాపీ బర్త్‌డే

(31-3-2002 నుండి 6-4-2002 వరకు)

ేణుక 4సం॥, 31.3.1998,
్యామల, మురళి ముషీరాబాద్, హైదరాబాద్

అజయ్ 5సం॥, 31.3.1997,
ద్రాక్షవేణి, గోపినాథ్ బూరగాం.

షైనిచరిష్మా 2సం॥, 31.3.2000,
రేణుక, వెంకటరత్నం విజయవాడ.

అసుమా కిస్మత్ 1సం॥, 31.3.2001,
రాబియా, షేర్‌ఖాదర్‌పాషా చిత్తూరు జిల్లా.

ఎస్.ఎ.సల్మా, 5సం॥, 31.3.1997,
మున్వర్ సుల్తానా, ఎస్‌గౌస్ కందుకూరు

ే. రోహిత్ 1సం॥, 1.4.2001,
ుమలత, శ్రీనివాస్ కమ్మర్‌పల్లి



మనోజ్‌వంశీ 5సం॥, 2.4.1997,
రాధ, శ్రీకృష్ణప్రసాద్, హైదరాబాద్

మానం శరత్‌కుమార్‌రెడ్డి 3సం॥,
3.4.1999, విజయ, వెంకటరెడ్డి, గిద్దలూరు

కుప్పిలి హరికిరణ్1సం॥, 3.4.2001,
లక్ష్మి, బంగార్రాజు విజయనగరం

ఆర్. నవీన్ 2సం॥, 3.4.2000,
అపర్ణ, లింగరాజు ఏలూరు.



ే. సంతోష్ 4సం॥, 4.4.1998,
ుత్యవతి, ధర్మారావు భద్రాచలం.

జి. పృథ్వీరాజా, 3సం॥, 4.4.1999,
సుధ, సముద్రాలు తోట్లవల్లూరు

జె.ఎస్.ఎస్.ఆర్.వి.జి.వర్మ 1సం॥,
4.4.2001, సుగుణరాశి,రాజాబాబు అప్పర్‌సీలేర్

శ్రామిక్ వి. 9సం॥, 4.4.1993,
ఇందిర-కృష్ణమోహన్ హైదరాబాద్

కోటలో శివ, 4సం॥, 6.4.1998,
జయమ్మ, మోహన్ తంబళ్ళపల్లి

ుస్.నీలోఫర్ 2సం॥, 6.4.2000,
ంబళ్ళపల్లి, చిత్తూరు జిల్లా.

కొమ్మినేని రాజారామోహన్‌రావ్ 2సం॥,
6.4.2000, లక్ష్మీదేవి, రాజమ్మ ఒంటిమిట్ట

భరత్‌మోహన్, 8సం॥, 2.4.1994,
శాంతకుమారి, మోహన్‌రావ్ సామర్లకోట

చింటూ 1సం॥, 1.4.2001,
ఏ.పుష్ప, రాజశేఖర్, సికిందరాబాద్.

ఏ. కాంతి కుమార్ 4సం॥, 2.4.
ఏ.పుష్ప, రాజశేఖర్, సికిందరాబాద్.

రోజులు వుండే కామెర్లు, రక్తంలో బిల్‌రూబిన్ 15 మి.గ్రా. శాతం కన్నా ఎక్కువగా వున్నప్పుడు డాక్టరు సలహా తీసుకోవడం అవసరం.

ఇది ఏ రకమైన జాండిస్? తెలుసుకోవడం ఎలా?

కామెర్లకి కారణాలు అనేకం అని తెలిసింది కదా! ఏ కామెర్లు ఎందువలన వచ్చాయో తెలుసుకోవాలంటే నిపుణులచే పరీక్ష, సలహా అత్యవసరం. మూత్ర పరీక్ష, రక్త పరీక్ష (బిల్‌రూబిన్, ఎస్‌జిపిటి)ల ద్వారా ఏ రకం కామెర్లో కనుక్కోవచ్చు. అల్ట్రా సౌండ్ స్కానింగ్ వలన పైత్య నాళాలలో రాళ్ళు అడ్డం పడినట్లు తెలుసుకోవచ్చు.

కొంతమందికి ఎండోస్కోపి ద్వారా చేసే పరీక్ష అవసరం రావచ్చు. ఈ పరీక్ష సమయంలో పైత్య నాళాలకు అడ్డం పడిన రాళ్ళను కూడా తొలగించవచ్చు.

కామెర్లకి వైద్యం

దాదాపు 95 శాతం మందిలో కామెర్లు వాటంతట అవే తగ్గిపోతాయి. సరైన వైద్యం జరగాలంటే కామెర్లు దేనివలన వచ్చినదీ కచ్చితంగా



నిర్ధారించుకోవాలి. ఒక్కొక్క రకం కామెర్లకి ఒక్కొక్క రకం వైద్యం వుంటుంది. రక్తం విరగడం వలన వచ్చే కామెర్లకి, పైత్య నాళంలో రాళ్ళ వలన వచ్చే కామెర్లకి ఒకే వైద్యం పని చేయదు. కారణాన్ని బట్టి వైద్యం చేయాలి.

వైరస్ వలనవచ్చే కామెర్ల నుండి కాలేయం త్వరగానే బయటపడుతుంది. దీనికి కాలేయానికి తగినంత విశ్రాంతి అవసరం. అందుకు రోగికి కూడా విశ్రాంతినివ్వాలి. తేలికగా జీర్ణమయ్యే పదార్థాలు ఇవ్వాలి. అనవసరమైన పథ్యాలు చేయకూడదు. రోజుకి 1500 నుండి 2000 కేలరీల శక్తి మనిషికి అవసరం. దీనిని గ్లూకోజ్, చక్కెర, మిగిలిన మామూలు ఆహార పదార్థాల ద్వారా అందించాలి. నూనె, నెయ్యి పూర్తిగా మానేయవలసిన అవసరం లేదు. పళ్ళు, పళ్ళ రసాలు బాగా ఇవ్వాలి. ఉప్పు మానేయాల్సిన అవసరం కూడా ఏమీ లేదు. వైరస్ మీద పని చేసే మందు ఏదీ ఇంకా కనుక్కోవడం జరగలేదు. పైత్య నాళాలలో అడ్డంకి ఏర్పడితే దానిని ఎండోస్కోపిక్ ద్వారా తొలగించవలసి వుంటుంది.

కామెర్లు – టీకాలు

హెపటైటిస్‌కి టీకాలు అవసరమా ?

మశూచి వలెనే హెపటైటిస్ – బి వైరస్ మనిషిలో తప్ప బయట బ్రతకదు. అందువలన టీకా వలన నివారించగలిగినప్పుడు టీకా తీసుకోవడం అవసరమే.

మరి – ఎప్పుడు? : ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా, రోజుల పసికందుకి కూడా ఈ టీకా ఇవ్వవచ్చు. మొత్తం మూడు టీకాలు ఇవ్వవలసి వుంటుంది.

హెపటైటిస్ 'ఏ'కి టీకాలు : హెపటైటిస్ 'ఏ'కి టీకా వున్నది. ఖరీదు దృష్ట్యా అందరికీ అందుబాటులో వుండదు. టీకా వేయించుకోగలిగిన వారు వేయించుకోవచ్చు. కానీ దీనికన్నా ఆహార నియమాలు జాగ్రత్తగా పాటించడం ముఖ్యం. కలుషిత రహితమైన నీరు, ఆహారము వాడటం వలన కామెర్లే కాకుండా కలరా, టైఫాయిడ్, అతిసార వంటి భయంకర వ్యాధుల నుండి కూడా నివారణ పొందవచ్చు.

కామెర్లను గురించిన అపోహలు – వాస్తవాలు :

(ఎ) కామెర్లకి కంట్లో పసరు వేస్తే తగ్గిపోతుంది : ఎంతమాత్రమూ నిజం కాదు. కంటిచూపు దెబ్బతినే ప్రమాదం కూడా వుంది.

(బి) చేతిమీద కాల్చితే కామెర్లు తగ్గుతాయి : మణికట్టు మీదకాల్చి దానిమీద నూనె గుడ్డ వేసి అట్టే పెడితే అది మానే సమయానికి కామెర్లు కూడా తగ్గుతుందని ప్రచారంలో వుంది. అది మానే సమయానికి కామెర్లు ఎటూ తగ్గుతుంది. పైగా నూనె గుడ్డ వలన సూక్ష్మక్రిములు చేరి చీము పట్టే ప్రమాదం వున్నది. కొన్ని సందర్భాలలో ప్రాణాపాయము కూడా కలుగుతుంది.

(సి) పసరు తాగితే కామెర్లు తగ్గుతుంది : నేల ఉసిరి వంటి మూలికలపై పరిశోధనలు జరిగాయి. కాని తప్పకుండా వీటివలన కామెర్లు తగ్గుతుందని నిర్ధారణ జరగలేదు. కొన్ని పసర్ల వలన గాస్ట్రైటిస్ వంటి జబ్బులు రావచ్చు.

(డి) కామెర్లకి పథ్యమే సత్యం : కామెర్లు వచ్చినప్పుడు ఆహారం విషయంలో కొద్ది జాగ్రత్తలు తీసుకోవాల్సి వున్నా కటిక పథ్యం వలన సమస్యలు తలెత్తుతాయి. ముఖ్యంగా చాలా మందికి పూర్తిగా చప్పిడి ఆహారం ఇస్తారు. దీనివలన కామెర్లు తగ్గినా ఆహారం మీద ఇష్టత పెరగదు. సరైన కాలరీలు అందకపోవడం వలన నీరసం ఎక్కువ రోజులు ఉండిపోతుంది.

(ఇ) హెపటైటిస్–బి ఎయిడ్స్ కన్నా భయంకరమైనది : ఎంతమాత్రమూ కాదు. ఎయిడ్స్ నిజంగా భయంకరమైనది. ముందు చెప్పిన విధంగా హెపటైటిస్–బి వచ్చిన వారిలో 25 శాతం మందిలో పూర్తిగా తగ్గిపోతుంది. కానీ ఎయిడ్స్ వచ్చిన వారికి చికిత్స కష్టం.

(నాగార్జున ఆరోగ్య విజ్ఞాన ద్వైమాస పత్రిక సౌజన్యంతో)



నాకు జూన్, 2001లో జ్వరం వచ్చి ఇ.ఎస్.ఆర్. 52కు పెరిగింది. ఇస్నోఫీలియా 11కు పెరిగింది. మందులు వాడితే తగ్గింది. డిసెంబర్ 2001లో జ్వరం వచ్చి మరలా ఇ.ఎస్.ఆర్. 60కి, ఇస్నోఫీలియా ఆరుకు పెరిగింది. ఎక్స్‌రే తీయించినా ఏవీ కనపడలేదు. మందులు వాడితే కొంచెం తగ్గింది. ఇప్పుడు దగ్గు, జలుబు విపరీతంగా వుంది. రోజురోజుకు బరువు తగ్గిపోతున్నాను. నాకు ఇతర ఏ జబ్బులూ లేవు. సలహా ఇవ్వగలరు.

– పి.నర్సింహారావు, నల్గొండ

మీరు రాసిన వివరాల ప్రకారం, మీకు ఎలర్జిక్ రైనైటిస్ అనే వ్యాధి వుండవచ్చు. బరువు తగ్గటం అనేది మంచిది కాదు. కావున మీరు ఛాతీ వ్యాధి నిపుణుడిని కాని లేదా ఇ.ఎన్.టి. నిపుణుడిని కాని సంప్రదించగలరు.

నా వయస్సు 66 సంవత్సరాలు. ఐదేళ్ళ క్రితం కుడికాలు కింద మడమవైపు నొప్పిగా ఉంటే డాక్టర్ దగ్గరకు వెళ్ళాను. వారు మెత్తని పాదరక్షలు వాడమన్నారు. అప్పటి నుండి పాపులర్ వారివి వాడుతున్నాను. ఇటీవల అదే ప్రాంతంలో నొప్పి ప్రారంభమైంది. కాలు ఎక్కడా వాపు లేదు. తగు సలహా ఇవ్వగలరు

– ఎన్.భద్రయ్య, తాటికొండ, వరంగల్ జిల్లా

మెత్తని చెప్పులు వాడడం మంచిది. వయస్సు పెరిగిన కొద్దీ ఎముకలలో కాల్షియం తగ్గి ఇలాంటి సమస్యలు రావొచ్చు. రోజుకి ఒక SHELCAL మాత్ర వాడగలరు. అలాగే మీకు BONY SPUR ఉండవచ్చు. ఒకసారి ఎముకల వ్యాధి నిపుణుడిని సంప్రదించగలరు. మీ అలవాట్లు, బరువు గురించి వివరాలు రాయలేదు. రోజూ ఉదయం, రాత్రి గోరు వెచ్చని నీళ్లలో కొంచెంసేపు అరికాళ్లు ఉంచితే కొంచెం ప్రయోజనం ఉండవచ్చు.

డా॥ ఆకురాతి లెనిన్
సత్యప్రణవ్ క్లినిక్, యూసఫ్‌గూడ,
హైదరాబాద్

అంపశయ్య నవీన్

కూటికోసం కోటివిద్యలు

డ్రాయింగ్ రూంలో పేపర్ చదువుకుంటూ కూర్చున్న నాకు "ఎక్స్‌క్యూజ్ మీ సర్!" అన్న మాట వినిపించడంతో తలెత్తి మా ఇంటిముందున్న గేటు వైపు చూశాను. గేటు బయట ఇన్‌షర్ట్ వేసుకొని, టైకట్టుకొని ఓ పాతికేళ్ళ అందమైన కుర్రాడు నిల్చొని వున్నాడు. అతని చేతిలో ఓ పెద్ద బ్యాగుంది. "ఎవరితడు? బాగా చదువుకున్న వాడిలా వున్నాడు. నా పూర్వ విద్యార్థి ఎవరన్నా అయ్యుంటాడేమో" అనుకుంటూ లేచి నిల్చొని "ఎవరు కావాలిబాబూ?" అన్నాను.

"వియ్ హావ్ సమ్ వెరీగుడ్ ఐటెమ్స్ సర్! వుడ్‌యూ లైక్‌టు హావె లుక్ ఎట్‌దెమ్ సర్!" అన్నాడతడు – అతడు ఇంగ్లీషు చాలా బాగా, చాలా చక్కటి ఉచ్ఛారణతో మాట్లాడుతున్నాడనిపించింది – అతన్ని 'ప్లీజ్ కమిన్' అన్నాను. అతడు గేటు తెరచుకొని లోపలకొచ్చాడు. అతని దగ్గరున్న పెద్ద బ్యాగ్ తెరచి ఒకదాని తర్వాతొకదాన్ని... ఎన్నో వస్తువుల్ని చూపించడం మొదలెట్టాడు. "ఇది ఎలక్ట్రిక్ షేవింగ్ మెషీన్ సర్.." అని ఒక ఐటెమ్... "ఇది మస్కిటో ప్రొపెలెంట్ సర్" అని మరో ఐటెమ్... "ఇది టెలిఫోన్‌స్టాండ్ సర్" అంటూ మరో ఐటెమ్‌ను... ఇలా ఎన్నో వస్తువుల్ని చూపిస్తూ వాటి ఉపయోగాలేమిటో చాలామంచి ఇంగ్లీషులో చెప్పడం మొదలెట్టాడు – "అవన్నీ మా దగ్గరున్నవే ఏమీ అక్కర్లేదయ్యా అన్నాన్నేను... "నో సర్.. అయామ్ ష్యూర్ యూడోన్ట్ హావ్ దీజ్ బ్యూటిఫుల్ ఐటెమ్స్ సర్! దీజ్ ఐటెమ్స్ ఆర్ డిఫరెంట్ సర్" ఈ ధోరణిలో మాట్లాడటం మొదలెట్టాడు – ఇవి ఏవిధంగా డిఫరెంటో చెప్పమంటే ఒక్కొక్క ఐటెమ్ యొక్క ప్రత్యేకతేమిటో, అవి ఏ విధంగా ఎక్కువ ఉపయోగకరమో చెప్పడం మొదలెట్టాడు – ధర విషయం అడిగితే "ఇవే వస్తువుల్ని మీరు షాపులో కొంటే చాలా ఎక్కువవుతుంది సార్... నేను చాలా తక్కువ చేసిస్తాను సార్!" అన్నాడు. "ఎలక్ట్రిక్ షేవర్ ఎంతకిస్తావం"టే షాపులో అయితే రెండు వందల యాభై.. నేను నూటయాభైకిస్తాను.. తీసుకోండి. దీంతో ఒక సెల్ ఫ్రీ" అంటూ ఆ ఐటెమ్‌ని, నా చేతిలో పెట్టేశాడు. దాన్ని ఎలా వాడాలో అడిగితే దాని వాడకాన్ని గూర్చి ఓ పది నిమిషాల సేపు చెప్పాడు. ఆ వస్తువును చక్కగా ప్యాక్ చేసి, నా టేబుల్ మీద పెట్టేశాడు. తర్వాత ఓ బెల్ట్ చూపించాడు. దాంట్లో మాగ్నెట్స్ ఉంటాయని చెప్పాడు. శరీరంలో ఎక్కడ నొప్పున్నా.. మెడ నొప్పుల్నిగానీ కీళ్ళ నొప్పుల్నిగానీ కాళ్ళ నొప్పుల్నిగానీ ఈ బెల్ట్‌తో తగ్గించవచ్చునన్నాడు – ఆ బెల్ట్‌ను ఎలా కట్టుకోవాలో చూపించాడు.. అలా అతడు ఓ అరగంటసేపు అనేక వస్తువుల్ని చూపించి వాటివల్ల కల్గే అద్భుత ప్రయోజనాల్ని గూర్చి ఉపన్యసిస్తూనే ఉన్నాడు. ఇంతసేపు ఇతడు మా దగ్గరుండిపోయాడు... బాగా చదువుకున్న వాడిలా ఉన్నాడు. ఇంత చక్కటి ఇంగ్లీషు మాట్లాడుతున్నాడు – ఇతని దగ్గర్నుంచి ఏదన్నా ఓ ఐటెమ్ తీసుకోకపోతే బావుండదేమోననిపించింది. ఓ ఎలక్ట్రిక్ షేవర్, ఓ మస్కిటో మెషీన్‌ను తీసుకుందామని నిర్ణయించుకొని అతనితో కాసేపు బేరమాడాను – వాటినొక్కొక్కదాన్ని నూటయాభైకిస్తానన్న అతడు నూటపాతికకివ్వడానికంగీకరించాడు – ఆ పాకెట్ మీదనేమో ఎం.ఆర్.పి. రెండువందల యాభై అని ఉంది. రెండు వందల యాభై రూపాయల ఐటెమ్స్‌ని నేను నూటపాతిక్కే సంపాదించగల్గానని సంతోషించాను. అతనికి డబ్బులిచ్చి పంపించేశాను. "థాంక్యూసర్!... థాంక్యూసర్" అని చాలా స్టైలిష్‌గా చెప్పి అతడు వెళ్ళిపోయాడు.



ఇది జరిగిన మూడు రోజుల తర్వాత 'ఎక్స్‌క్యూజ్‌మీ మేడమ్' అంటూ ఓ అందమైన అమ్మాయి మా ఇంటి ముందుకొచ్చింది. ఈ అమ్మాయి చేతిలో కూడా ఓ పెద్ద బ్యాగుంది. ఈ అమ్మాయి కూడా చాలా చక్కటి ఇంగ్లీషు మాట్లాడుతున్నది. ఈసారి ఈ అమ్మాయిని ఎదుర్కోవడం మా ఆవిడ వంతయ్యింది. ఈ అమ్మాయి వంటగదిలో ఉపయోగపడే ఐటెమ్స్ చూపించసాగింది. చిన్న చిన్న "మూకుళ్ళు" "పెనాలు" వెజిటబుల్ కట్టర్స్" లాంటివి... ఒకదాని తర్వాతొకటి ఆమె బ్యాగ్‌లోంచి బయటకొచ్చాయి. వాటి ప్రత్యేక గుణాల్ని ఆమె చాలా చక్కటి ఉచ్ఛారణతో – ఇంగ్లీషు మాటల్ని, తెలుగు మాటల్ని మిక్స్ చేసి వివరించసాగింది. మూకుళ్ళను, పెనాలను గూర్చి చెబుతూ వీటిల్లో రోస్ట్ చెయ్యబడుతున్న వంటకాలు మాడిపోవు అని చెప్పింది – మీరెవరితోనన్నా మాట్లాడుతూ ఇవి స్టౌ మీద వున్నాయన్న విషయం మరచిపోయినా ఏమీకాదు – మీ వంటలు మాడిపోవు అని చెప్పింది.. ఆ ఐటెమ్స్ అన్నీ తళతళలాడ్తూ చూడటానికి చాలా ఆకర్షణీయంగా వున్నాయి. మా ఆవిడ ఆ అమ్మాయితో చాలా సేపు బేరమాడి రెండువందలని చెప్పిన వస్తువుల్ని వంద రూపాయలకే కొనేసింది. అలా ఆ అమ్మాయి చూపించిన ఓ ఐదారు ఐటెమ్స్‌ని కొనేసింది. "థాంక్యూమేడమ్!" అని చెప్పేసి ఆ అమ్మాయి వెళ్ళిపోయింది – ఆమె వెళ్ళిపోతుంటే "మిమ్మల్ని చూస్తుంటే బాగా చదువుకున్న వాళ్ళలా వున్నారు – మీరిలా ఇల్లిల్లు తిరిగి ఈ వస్తువుల్ని అమ్మడమేమిటి? ఈ పని చేస్తున్నందుకు మీకెంత జీతమిస్తారు.. ఇదే పని మీరేదన్నా షాపులో కూర్చుని చెయ్యొచ్చు కదా" అని అడిగాను.. ఆ అమ్మాయి చక్కగా ఓ నవ్వు నవ్వేసి "ఏం చెయ్యమంటారు సార్! ఎంత చదువుకున్నా ఉద్యోగాలెక్కడున్నాయి సార్! ఈ వస్తువుల్ని షాపుల్లో కాకుండా ఇల్లిల్లు తిరిగి అమ్మడం వల్ల మీకు మేం చాలా తక్కువ ధరకు ఇవ్వగల్గుతున్నాము. షాపుల్లో పెట్టి అమ్మాలంటే దానికి చాలా తతంగముంటుంది కదా సార్... మాకు ఈ పని చేసినందుకు నెలకింత జీతమంటూ ఏమీ ఉండదు సార్. మేం అమ్మిన వస్తువుల మీద కొంత కమిషన్ ఉంటుంది – అదే మా జీతం సార్!" అంటూ వెళ్ళిపోయిందా అమ్మాయి.

"కూటికోసం కోటి విద్యలు" అంది మా ఆవిడ. "నిజమే" అన్నాన్నేను.

అయితే వారం పది రోజుల్లోనే వాళ్ళు అమ్మిపోయిన ఆ ఐటెమ్స్‌లో వాళ్ళు చెప్పిన ఆ ప్రత్యేక గుణాలేవీ లేవని తేలిపోయింది – నెలరోజుల్లోనే ఎలక్ట్రిక్ షేవర్‌ను నేను మూలకు పడేశాను – మస్కిటో ప్రొపెలెంట్ ఒక దోమను కూడా పారద్రోలలేదు. మా ఆవిడ కొన్న మూకుళ్ళు, పెనాలు అన్నీ మామూలు మూకుళ్ళలాగే, పెనాలలాగే మంటెక్కువైనప్పుడు మాడిపోతూనే వున్నాయి... అయినా నాకు "ఎక్స్‌క్యూజ్‌మీ" అంటూ ఎంతో మర్యాదగా మా తలుపులు తట్టే ఆ సేల్స్ గర్ల్స్ మీదగానీ, సేల్స్‌బోయ్స్ మీదగానీ కోపం రాలేదు – ఎందుకంటే నిరుద్యోగం విశ్వరూపాన్ని ధరించిన ఈ దేశంలో ఈ చదువుకున్న నిరుద్యోగులు ఏదో రకంగా బతకాలి కదా!

★

లకోట-50

	✿	3	4		5	
✿	7	✿		✿		✿
	✿	11		12	✿	13
			✿	15	16	
	✿	19	20	✿		✿
✿	21	✿	22	23	✿	24
			✿	28		✿
		✿	31		✿	32
✿	34	35	✿	36	37	
	✿	39		✿		✿

మిరం (2)
(4)
పేరు (4)
ా నల్లబంగారం (2)
కటి (2)

2)
ి (2)

<u>గతవారం జవాబులు</u>

3. డో 4. డా 5. సుధ 6. కాటు 8. అన్నం
ాచుక్క 11. డీ 12. నీచ 13. పాపాయి
రక్తపాయి 18. దాసి 19. వాణీ 20.
ంగా 24. పత్యం 27. తదాస్తు 29. మీరు
32. మేక 33. ఆనందం 34. డజను
2. షికారు 5. సున్నం 7. కిరాయి 8.
ణీయం 10. సిపాయి 13. పాపాలు 15.
రో 20. సత్యం 21. వనరు 23. గాత 24.
26. సంకేతం 28. దావనం 29. మీగడ



బాలనేస్తాలు

విషం చిమ్మే పక్షి: *పిటోహుయ్*



1989లో న్యూ గినియాకు చెందిన జాక్ డంబాకర్ వేసిన వలలో ఒక పక్షి చిక్కింది. దాన్ని అతడు బయటకు తీస్తుండగా ముక్కుతో అతని వేళ్లను బలంగా రక్కి ంది. వెంటనే అతను బాధను తట్టుకోలేక ఆ చేతివేళ్లను నోట్లో పెట్టుకున్నాడు. నొప్పి తీవ్రంగా ఉండటమే కాకుండా అప్పటికే అతని చేతివేళ్ళు పూర్తిగా మొద్దుబారిపోయాయి. దీనికి కారణం ఆ పక్షి విషపూరితమైనదని ఆ తరువాత జరిగిన పరిశోధనల్లో తేలింది. పిటోహుయ్ అని పిలవబడే ఆ పక్షి ఈకలు, చర్మంలో విషం ఉంటుందని పరిశోధనల్లో తేల్చారు. పిటోహుయ్ జాతికే చెందిన మరో రెండు పక్షులను కూడా ఆ తరువాత కనుగొన్నారు. అయితే వాటి రంగుల్లో కొన్ని తేడాలున్నాయి. వాటిల్లో గల విషపు శాతాన్ని బట్టి రంగులు మారుతుంటాయని కూడా తేలింది. బాగా విషం ఉన్న ఈ జాతి పక్షుల వర్ణం మిలమిల మెరిసిపోతుంటుంది. తక్కువ విషం ఉన్న వాటి వర్ణం కొద్దిగా వెలసిపోయినట్లు ఉంటుంది. ఆహార సంపాదన కోసం కూడా ఇవి విషాన్ని వెదజల్లుతాయి. పక్షులను తినే కొన్ని రకాల జంతువులు అనుభవం రీత్యా ఈ పిటోహుయ్ పక్షుల దగ్గరకు రాకపోవడం గమనార్హం.

కలంస్నేహం

పేరు : వై. అరవింద్
వయస్సు : 14
చదువు : 9వ తరగతి
హాబీలు : క్రికెట్ ఆడటం, టీవీ చూడటం, బొమ్మలు గీయడం
పూర్తి చిరునామా : సన్నాఫ్ రాములు యాదవ్, పెద్దతుండ్ల, ఇబ్రహీంపట్నం, రంగారెడ్డి జిల్లా-501509.

పేరు : పి. నవీన్ కుమార్
వయస్సు : 15
చదువు : 10వ తరగతి
హాబీలు : షటిల్, క్రికెట్, క్యారమ్స్ ఆడటం, టైప్ చేయడం, మంచి పుస్తకాలు చదవడం
పూర్తి చిరునామా : సన్నాఫ్ ప్రభునాథ్, పాత బస్టాండ్ దగ్గర, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లా

పేరు : వి.బి. అంజని కుమార్
వయస్సు : 12
చదువు : 7వ తరగతి
హాబీలు : బొమ్మలు గీయడం, పుస్తకాలు చదవడం
పూర్తి చిరునామా : కేరాఫ్ శ్రీ పూలా సుబ్బయ్య విద్యానికేతన్, మార్కాపురం

రుక్మిణి

వాజవ్వ తీయగా మాట్లాడతాడు. 'మృదుభాషి' అనీ... 'మితభాషి' అనీ మంచి పేరూ... మా చెడ్డ ప్రచారం! సౌమ్యుడనే బిరుదూ... 'సరసుడనే' పలుకుబడీ గలవాడు! పైగా కవిత్వం అదీ గిలకడమేగాక... అన్నపానాల కన్నా కవిత్వమే మిన్న అని పలకడవే గాక.. తరచూ మాటల్లో దాన్ని ప్రయత్న పూర్వకంగా... ఒలకబోస్తుంటాడు. దానివల్ల తెలవని వాళ్ళ నుండి పొందే ప్రయోజనం వాజప్ప వ్యక్తిత్వాన్ని భారీగా అంచనా వేసి అంధకారంలోకి జారడం... రెండోదీ కీలకమైనదీ... క్లిష్ట సమయాల్లో కప్పదాట్లూ.. పిల్లిమొగ్గలూ... పల్టీలూ వేయడానికి ంఇజవ్పగారి కదో భయానకమైన ఆయుధమై 'నోటికి' చిక్కింది.

అట్లాంటి 'ఆదర్శవాది' వాజప్పను పోలీసు స్టేషన్లోకి పిలిపించి విచారణా... ఇంటర్వ్యూ చేస్తున్నారనే వార్త గప్పుమనంగానే జనం గతుక్కుమన్నారు. వాజప్ప 'మిత్రబృందం' కసిగా కవితల్ని నెవరేసుకుని కసాపిసా నాలుకలు కరుచుకుంటూ.. కొస నాలికలకు 'పదును' పెట్టుకుంటున్నారు.

"వాజప్పగారూ.. మొన్న జరిగిన ఘోరమైన విధ్వంసకుల దాడి... అదే... 'పవిత్ర కుటీరం'పై జరిగిన దాడి గురించి మిమ్మల్ని వివరాలడుగుతున్నాం...

"అలాంటి దాడులు పరిస్థితుల్లోనుండే పుట్టుకు వస్తాయని చరిత్ర చెబుతుంది" వాజప్ప మంద్రగంభీర స్వరంతో తక్కుతూ... తారుతూ సమాధానమిచ్చాడు.

"సర్సరె... 'పవిత్ర కుటీరం' ప్రజల మనోభావాలకు దర్పణం... ప్రజాస్వామ్య విలువలకు నిలయం... అతి పవిత్రం... అలాంటి 'ఆలయం'పై అల్లరిమూకలు దాడి జరవడం అమానుషం..."

పోలీసువారు 'పవిత్ర కుటీరం' ప్రాధాన్యత గురించీ.. దాని పవిత్రతను కాపాడవలసిన అవసరం గురించీ ఉపన్యాసం వాయిస్తుంటే - వాజప్పగారు సగం మూసిన అర్ధనిమీలిత నేత్రాలతో మిటుకూ... మిటుకూ వింటున్నాడు. అది మధ్యాహ్న సమయం - ఆ స్టేషను పక్కనే విశాలమైన వేపచెట్టుక్రింద 'కసాయి మూక' గుంపుగా చేరి లోపల జరిగే తంతునంతా వింతగా చూస్తూ - చర్చించుకుంటూ కేరింతలు కొడుతున్నారు. వాళ్ళలో కొందరు గెడ్డాల వాండ్లు.. గోచిపాతవాళ్ళు... జేబురు మొహాలు.. నుదుట సింధూరాలు... చేతుల్లో పదునైన పలురకాల ఆయుధాలు.. ఈ శాంతీ... బజారు భద్రతల గురించి ప్రభుత్వంలోని ఏ శాఖకూ పట్టినట్లు లేకపోవడం వల్లనే అట్లా వాళ్ళు వేపచెట్టు క్రింద వీరంగం చేస్తున్నారు.

"ఇంతకు ముందిట్లాగే 'పవిత్ర కుటీరం'పై దాడి జరిగినపుడు మీరు గిత్తర గిత్తరగా స్పందించి గంతులేశారు.."

"అవునవును.. అది అమానుష చర్య.. వారి మీద కఠిన చర్య తీసుకోవాలి" "ఇపుడు జరిగిన దాడి మాత్రం అట్లాంటిది కాదా"!? పోలీసు నిలదీశాడు. వాజప్ప మందహాసం చేసి రెండు పంక్తుల 'కవిత' ఓటి చదవగానే సెంట్రీ అర్థంగాక జుత్తు పీక్కుని బూట్లు నేలకేసి బాదాడు.

"ఏదైనా జరగాల్సింది జరిగి తీరుతుంది.... జరిగేదే జరుగుతుంది" - కిందా-మీదా వెనకా-ముందూ, తిరగేసి-మరగేసి అదే విషయానిన అరడజనుసార్లు వల్లించేసరికి పోలీసుకు తిక్కరేగినట్లయి ఈసారి గాండ్రించాడు-

"అదిసరేగానీ సార్... 'పవిత్ర కుటీరం' మీద దాడి చేసిన గుంపు మీకు బాగా మాలిమి అయిన గ్యాంగేనని అందరూ చెబుతున్నారు - దానిమీద మీ స్పందనేంటి?"

వాజప్ప విచిత్రంగా సకిలించాడు.

"వాళ్ళ ఉద్దేశ్యాలు వాళ్ళకున్నాయి - అయినా ఆ విషయంలో చట్టం తన పని తానే చేస్తుంది - మరో విషయం! ఇలాంటి విషయాల్లో చట్టాల కన్నా విశ్వసనీయతే ప్రధానమైనది. విశ్వాసాలను ఈ చట్టాలు నియంత్రించలేవు గదా?"

వాజప్పగారి వివరణలోతూ... అంతూ చిక్కక పోలీసు బుర్ర తిరిగి నిగ్రహించి నిలబడగలిగాడు.

"అంటే - అది చట్ట పరిధిలోనికి రాని అంశమా? అబ్బా... దానివల్ల శాంతిభద్రతలు మటుమాయమవుతున్నాయి... వాటి మాటేమిటి?"

"శాంతి! ప్రజల మానసికావేశాలకు సంబంధించినది - దాన్ని మనం చట్టాల ద్వారా... గోట్టాల ద్వారా ఎక్కించలేం గదా!" వాజప్ప తమాషాగా నవ్వడంతో పోలీసుకు వళ్ళు మండిపోయి కుతకుతలాడాడు.

"అది సరేనండీ వాజప్ప గారూ.. వాళ్ళు 'ప్రశాంతకుటీరం' మీద దాడి చేసేటపుడు "వాజప్ప జిందాబాద్.. వాజప్ప వర్థిల్లాలీ" అని నినాదాలు చేశారు - దానికి మీ సమాధానం ఏంటి?"

వాజప్ప కనుబొమలు ముడిపడ్డాయి. మనిషి నిలువెల్లా కంపించిపోయాడు - పిడికిళ్ళు బిగించి - తమాయించుకుని కవిత చదవాలా... పురాణం విప్పాలా... అని క్షణకాలం సంధిగ్ధపడి కర్కశంగానే జవాబిచ్చాడు.

"వారితో నాకేం సంబంధం లేధు.. అసలు అట్లా అరిచినట్లు... నినాదాలు చేసినట్లు నాకు తెలవదు... ఏ కాకులో అవాకులూ... చవాకులూ మీకు చేరవేసి వుంటాయి-అబ్బా.. (ఓసారి పిడికిళ్ళు బిగించాడు) అట్లాంటి సమయంలో వాళ్ళు అట్లా అరవడం.. అబ్బా "దానికన్నా నాకు మరణమే మంచిది.... నేను ప్రాణత్యాగానికి సిద్ధం... హా..."

వాజప్పగారు మూర్ఛగాని పోతారేమోనని సెంట్రీగారు చాలా హడావుడి పడ్డాడు గానీ.. పైవాడి దయవల్ల అలాంటిదేమీ జరగలేదని తనలో తానే సముదాయించుకుని సంతోషపడి పోయాడు -

"అయినా... వాళ్ళేమో సర్వస్వతంత్రులు... అరవడం... పాడడం... చదవడం... అంతా ప్రకృతి సహజం.. వాళ్ళని నేనుగానీ... మీరుగానీ నిబంధనల్లో నియంత్రించి అదుపులో పెట్టాలనుకోవడం మంచిదా"?

పోలీసు చెవట్లు తుడుచుకున్నాడు.

"అయితే ఆనాడు కళ్లకు గంతలూ... 'చేతిలో పదునైన ఆయుధాలూ... ధరించి 'పవిత్ర కుటీరం'పై దాడి చేసిన వారికీ, మీకూ ఏమీ సంబంధం లేదంటారు?"

"ఎన్ని సార్లయినా అంటాను.. అయినా వాళ్ళని కసాయి మూకలని సంబోధించడం సమజసంగా లేదు! వాళ్ళు స్వతంత్రులు గదా! అయినా దానికీ, నాకూ సంబంధం అంటగట్టడంలో ఏంటి మీ ఉద్దేశం"

వాజప్పగారు కవితల్నీ - పురాణాల్నీ వదిలేసి దబాయింపు సెక్షన్లోకి దిగిపోవడంతో సెంట్రీగారు తెల్లబోయారు.

"అయితే కళ్ళకు గంతలూ... పదునైన ఆయుధాలు ధరించిన కసాయి మూకకూ, మీకూ సంబంధం లేదంటారు - బావుంది వాజప్పగారూ.. మీ కళ్లనోసారి చూసుకోండి - ఆ దినం మీరు కూడా కళ్లకు కట్టుకున్న గంతల్ని ఇంకా విప్పనేలేదు - ఓసారి అద్దంలో చూసుకోండి.. అవింకా విప్పకుండా వదిలేసారు.. ఓయ్... సెంట్రి ఓసారి అద్దం పట్రా... పట్రా..."! ★



మారేపల్లి లక్ష్మణ్

భారత్‌లో జిమ్నాస్టిక్స్ అభివృద్ధికి కనీస సౌకర్యాలు లేకున్నా ఇటీవల హైదరాబాద్‌లోని లాల్ బహదూర్ ఇండోర్‌స్టేడియంలో ఐదు రోజులపాటు జరిగిన 42వ జాతీయ సీనియర్ జిమ్నాస్టిక్స్ ఛాంపియన్ పోటీల్లో వివిధ రాష్ట్రాల జిమ్నాస్ట్‌లు ప్రదర్శించిన విన్యాసాలు అంతర్జాతీయ జిమ్నాస్ట్‌లకు ఏమాత్రం తీసిపోవని చాటి చెప్పాయి. తమకు మెరుగైన క్రీడా మౌలిక సదుపాయాలు, పరికరాలు కల్పిస్తే చైనా, అమెరికా, రష్యా ప్రమాణాలను అందుకోగలమని సవాల్ చేస్తున్నట్లుగా వున్నాయి వారి విన్యాసాలు. ఉత్తరప్రదేశ్ అగ్రశ్రేణి క్రీడాకారుల గైర్హాజరు ఇండియన్ రైల్వేస్‌కు లాభదాయకమైంది. ఇండియన్ రైల్వేస్ పురుషుల టీమ్ టైటిల్‌ను ఎగరేసుకుపోయింది. పంజాబ్, సర్వీసెస్ తర్వాతి స్థానాల్లో నిలిచారు. అందరూ ఊహించినట్టుగానే పశ్చిమ బెంగాల్ మహిళల టీమ్ ఛాంపియన్‌షిప్‌ను నిలబెట్టుకుంది. చంచల చక్రవర్తి, జుమా బాగ్, రాఖీ దేవ్‌నాథ్, గీతాదాస్, శుభ్రా సర్కార్, దోనాదాస్, మొహ్సీదేలతో కూడిన బెంగాల్ జట్టు చక్కగా రాణించి అగ్రస్థానంలో నిలిచింది. ఇండియన్ రైల్వేస్‌కు ద్వితీయ స్థానం, మహారాష్ట్రకు తృతీయ స్థానం దక్కింది. ఏరోబిక్స్ అంశంలో మణిపూర్‌కు రెండు స్వర్ణాలు దక్కగా, హర్యానా ఒక స్వర్ణం గెలుచుకుంది. పురుషుల విభాగం ఆల్‌రౌండ్ వ్యక్తిగత పోటీల్లోనూ రైల్వేస్‌దే ఆధిక్యం కొనసాగింది. మహిళల విభాగంలో పశ్చిమ బెంగాల్ సత్తా చాటుకుంది. పురుషుల విభాగంలో ప్రసేన్‌జిత్(48.70)కు పసిడి పతకం, మరో రైల్వే క్రీడాకారుడు ప్రవీణ్ శర్మకు రజతం దక్కింది. మహేంద్ర ఉత్తరప్రదేశ్‌కు కాంస్యం వచ్చింది. బెంగాల్ అమ్మాయి రాఖీ దేవ్‌నాథ్(31.85)కు స్వర్ణం వచ్చింది.

అగ్రశ్రేణి జిమ్నాస్ట్‌ల గైర్హాజరు

భారత జిమ్నాస్టిక్స్ రంగంలో ఎదురులేని బలోపేతమైన శక్తిగా వెలుగొందుతున్న ఉత్తరప్రదేశ్ తరపున అగ్రశ్రేణి జిమ్నాస్ట్‌లు గైర్హాజరుకావడంతో జాతీయ సీనియర్ జిమ్నాస్టిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలు కళతప్పాయి. ఈ పోటీల్లో పురుషుల టీమ్ టైటిల్ ఫేవరేట్‌గా పరిగణిస్తోన్న ఉత్తరప్రదేశ్ బలహీనమైన జట్టుతో పాల్గొంది. కామన్‌వెల్త్ క్రీడల్లో పతకాలు సాధించే లక్ష్యంతో అలహాబాద్‌లో శిక్షణా సన్నాహాల్లో తలమునకలుగా ఉత్తరప్రదేశ్ ప్రధాన జట్టు వుంది. దీంతో ఈ పోటీలకు ప్రధానాకర్షణగా నిలిచిన అగ్రశ్రేణి జిమ్నాస్ట్ వికాస్ పాండే బరిలో నుంచి తప్పుకున్నాడు. పంజాబ్ జాతీయ క్రీడల్లో 8 స్వర్ణాలు సాధించి బెస్ట్ అథ్లెట్‌గా నిలిచిన పాండే మరోమారు తన విన్యాసాలతో హోరెత్తిస్తాడని భావించారు. పాండేతో పాటు మోహిత్ యాదవ్, రోహిత్ యాదవ్, మయాంక్ శ్రీవాత్సవ్, అభిజిత్, అభినవ్ దీక్షిత్‌లతో ఎంతో పటిష్టంగా ఉన్న ఉత్తరప్రదేశ్ పురుషుల జట్టు ఈసారి అలవోకగా టీమ్ టైటిల్‌ను సాధిస్తుందని బలంగా విశ్వసించారు.



నిరాశ పర్చిన ఆంధ్రప్రదేశ్

ఆంధ్రప్రదేశ్ తొమ్మిది మంది పురుషులు, ఏడుగురు మహిళలతో మొత్తం 16 మంది సభ్యులతో బరిలోకి దిగినా పతకం సాధించడంలో విఫలమైంది. పురుషుల జట్టు ఆర్టిస్టిక్, ఏరోబిక్ జిమ్నాస్టిక్స్‌లలో అంశాలలో, మహిళల జట్టు ఆర్టిస్టిక్, ఏరోబిక్, రిథమిక్ జిమ్నాస్టిక్స్‌లలో పోటీపడ్డారు. అరకొర వసతులతోనే రాష్ట్రంలో క్రీడాకారులు స్వయంకృషితో మంచి జిమ్నాస్ట్‌లుగా రూపొంది అద్భుత విన్యాసాలను ప్రదర్శించారు. జాతీయ ఛాంపియన్లుగా రూపొందే సత్తా తమలో వుందని చాటిచెప్పారు. శివకుమార్, శరత్‌చంద్రలాంటి కుర్రాళ్లు జిమ్నాస్టిక్స్‌లో అద్భుతాలు చేశారు. ఇటీవలే శివకుమార్ జాతీయ జూనియర్ నేషనల్స్‌లో ఆల్‌రౌండ్ వ్యక్తిగత విభాగం విజేతగా ఆవిర్భవించి సంచలనం సృష్టించాడు. ఎనిమిదేళ్లుగా విదేశీ కోచ్‌ల శిక్షణలో ఉన్న ఉత్తరప్రదేశ్ కుర్రాళ్లను కంగుతినిపించడం అసాధారణమైన విషయం కాదు. అదే సామర్థ్యాన్ని ఇక్కడా కనబరిచినా పతకాలు సాధించడంలో మాత్రం వైఫల్యం పొందాడు. పంజాబ్ జాతీయ క్రీడల్లో ఫ్లోర్ ఎక్సర్‌సైజ్ అంశంలో కాంస్యపతకం సాధించిన శరత్‌చంద్ర కూడా నిరాశ పర్చాడు. ఇద్దరూ ప్రతిభావంతులైనా చేసిన కొన్ని పొరపాట్ల కారణంగా పతకాలకు అమడదూరంలో నిలవాల్సిన పరిస్థితి ఎదురైంది. పురుషుల టీమ్ టైటిల్ పోటీలో రెండు, మూడు స్థానాల కోసం హోరాహోరిగా పోటీపడిన ఆంధ్రప్రదేశ్ తృటిలో కాంస్యపతకాన్ని చేజార్చుకుంది. 3.30 పాయింట్ల తేడాతో పతకాన్ని చేజార్చుకుంది. పామల్ హార్స్, హారిజాంటల్ బార్‌లలో బలహీనతలు రాష్ట్రానికి పతకం రాకుండా చేశాయి. నాలుగో స్థానంతో తృప్తిపడాల్సి వచ్చింది. శివకుమార్(48.70), వరంగల్ జిమ్నాస్ట్ శరత్ చంద్ర(47.80)లు చక్కని విన్యాసాలతో పతకంపై ఆశలు పెంచినా సునీల్, సతీష్, శాస్త్రి, విశాల్ దేశ్‌పాండే, క్రాంతికుమార్‌లు నిరాశపర్చారు. పురుషుల విభాగం ఆల్‌రౌండ్ వ్యక్తిగత అంశంలో శివకుమార్, శరత్‌చంద్ర ఉమ్మడిగా అయిదో స్థానంలో వచ్చారు. అప్పటి వరకు చక్కని విన్యాసాలతో పతకం ఆశలు పెట్టిన శరత్ చంద్ర పామల్ హార్స్‌లో 6.70 పాయింట్లు దక్కడంతో పతకం చేజారింది. శివకుమార్ హారిజాంటల్ బార్‌పై 7.60 పాయింట్లు మాత్రమే సమకూర్చుకొని పతకం సాధించే అవకాశాలు కోల్పోయాడు. ఈ అంశంలో కాంస్యం పతకం సాధించిన మహేంద్రకు శివకుమార్, శరత్‌చంద్రల మధ్య అంతరం 00.30 పాయింట్లు కావడం గమనార్హం. మహిళల టీమ్ టైటిల్ అంశంలో తగినంత మంది క్రీడాకారిణిలు లేకపోవడంతో ఆంధ్రప్రదేశ్ బరిలోకి దిగలేదు. పంజాబ్ జాతీయ క్రీడల్లో స్వర్ణ, కాంస్య పతకాలు సాధించిన పి.స్వప్న, శ్రీలతలు పదో తరగతి పరీక్షల కారణంగా బరినుండి వైదొలిగారు. వ్యక్తిగత విభాగంలో రాష్ట్ర బాలికలు సపూరా, రబియాలు నిరాశపర్చారు.

భారత్‌లో వున్న అరకొర సదుపాయాలు కూడా ఎక్కువగా సీనియర్లకే అందుబాటులో వుంటాయి. ఔత్సాహికులను ప్రోత్సహించే వాతావరణమే కరువైంది. శిక్షణ శిబిరాల్లో మాత్రమే చాలామంది క్రీడాకారులు అధునాతన పరికరాలపై విన్యాసాలు చేయాల్సి వస్తుంది. దీంతో కొద్దికాలం పాటు సాగే ఈ శిబిరాల వల్ల వారి పూర్తి సామర్థ్య ప్రమాణం పెరగడం లేదు. సాధారణ సామగ్రికి దిగుమతి చేసుకున్న సామగ్రికి చాలా తేడా ఉంటుంది. సాధారణ సామాగ్రిపై చిన్నప్పటి నుంచి ప్రాక్టీసు చేసిన వారికి జాతీయ శిబిరాల్లో అధునాతన పరికరాలపై విన్యాసాలు చేయడం ఇబ్బందికరంగా ఉంటోంది. ప్రతి రాష్ట్రంలోనూ కనీసం రెండు దిగుమతి చేసుకున్న క్రీడాసామగ్రి ఉన్నప్పుడే భారత్‌లో జిమ్నాస్టిక్స్ పురోగతి చెందుతుంది. జాతీయ క్రీడల పుణ్యమాని కర్నాటక, మణిపూర్, కేరళ రాష్ట్రాలకు క్రీడా సామగ్రి అందుబాటులోకి వచ్చాయి. జిమ్నాస్టిక్స్ క్రీడలో కోచ్‌లదే ప్రముఖ పాత్ర వుంటుంది. కోచ్ కృషిపైనే జిమ్నాస్ట్‌ల భవితవ్యం ఆధారపడి వుంటుంది. అధునాతన క్రీడాసామాగ్రి అందుబాటులో ఉంటేనే సరిపోదు. అంకితభావంతో పనిచేయగల కోచ్‌లు ఈనాడు ఎంతో అవసరం. రోజుకు కనీసం పదిగంటలు ట్రైనీలతో పనిచేయగల కోచ్‌లు ఉంటేనే సత్ఫలితాలుంటాయి. అపుడే జిమ్నాస్ట్ సామర్థ్యం పెరుగుతుంది. ప్రభుత్వం కూడా అంకితభావం గల కోచ్‌లను గుర్తించి తగు రీతిలో ఉపయోగించుకోవడంతో పాటు ఉత్తమ క్రీడా పరికరాలను అందుబాటులోకి తెస్తే మన జిమ్నాస్ట్‌లు అంతర్జాతీయ స్థాయిలో రాణించడానికి ఎంతో సమయం పట్టదు. ★

రుక్మిణి



ఎప్పట్లాగే ఆవిడగారు 'ఆగది'లో నుండి బయటకు రావడానికి సరిగ్గా అరగంట పట్టింది. అది రోజూ జరిగే తంతు! ఒకనాడూ బీరు పోకుండా....

దానివల్ల ఎవరిగ్గానీ ఏదైనా కష్టం... నష్టం కలుగుతుందా? అన్న విషయాన్ని చర్చనీయాంశం చేయడం నా ఉద్దేశం కానేకాదు. అట్లాంటి అవసరం దాకా నేను పోవడం లేదు - కానీ - ఆవిడ నాకు భార్యగా దొరకడం నా అదృష్టం-

వ్యక్తి స్వేచ్ఛకు అత్యంత ప్రాధాన్యత... అభిప్రాయాల్ని వెల్లడించే 'హక్కు'ను అమితంగా గౌరవిస్తాను నేను!

"నీ అభిప్రాయాలతో నేను విభేదిస్తున్నా... వాటిని నువ్వు వెల్లడించే హక్కు నీకు తప్పకుండా వుండాలని నీ తరఫున నేను ప్రముఖంగా పోరాడతాను" అన్న మాటల్ని నేను గౌరవిస్తాను.

'ఈ' విషయంలో మాత్రం ఇతరుల గురించైతే ఈ చర్చంతా అవసరమే వుండేవి కాదు - అయితే ఇపుడీ విషయమంతా స్వయంగా నాలో సగభాగం... నా ఆరో ప్రాణం నాకూ - నా అర్ధాంగికీ మధ్య విషయం కాబట్టి - దీన్ని నేను తప్పనిసరిగా పట్టించుకోవాల్సిన అవసరం ఏర్పడిందని మనవి చేసుకుంటున్నాను.

సమాజం పట్ల... సమాజ సమస్యల పట్లా కొన్ని నికార్సయిన అభిప్రాయాలున్న వాడ్ని, సమాజంలోని ఎక్కువ శాతం మందికి ఎక్కువ హాని కలిగించే సమస్యల పట్ల నిర్లిప్తంగా వుండే వ్యక్తిత్వం కాదు నాది. అట్లాంటి ఏ భావజాలానికైనా ఎదురు తిరగడం నా కుండిన స్వేచ్ఛలోని ప్రధాన అంశం! అలాంటిది ముందు ఇంటగెలిచి రచ్చ గెలవాలని కొందరి అనుభవం చెప్పేది. అందుకే సాధారణంగా ఇలాంటి కొన్ని 'ప్రయోగాలు' ఇంటి వద్దనే కానించేసి - వాటి ప్రయోజన ఫలితాలను సమాజానికందించాలని నా ఆలోచన-

అది కూడా ఎందుకంటే ఈ సామాజిక న్యాయం జరగాలని కోరుకునే క్రమంలో దానికి కొన్ని విశ్వాసాలే కావచ్చు.... వాదనలూ.. సిద్ధాంతాలే అయినా అవి ఈ న్యాయమైన హక్కుల్ని నిరోధించడమో... పెడదోవ పట్టించడమో చేస్తాయనీ వాటిని తగు విధంగా ఎదుర్కొని వాటి ప్రభావాన్ని తగ్గించడమో... మాన్పించడమో మంచిదని నా అభిప్రాయం!

"ఏమోయ్... ఒక నిమిషం కూడా తేడా లేకుండా 'కార్యక్రమం' ముగించావ్! మొత్తానికి నీ టైమ్‌సెన్స్ చాలా గొప్పది.... క్రమశిక్షణ... ఉక్కు.. స్టీలు... స్టీలు...

మా ఆవిడ సుతారంగా నవ్వి తన కొనగోటితో మొహం మీది ముంగురుల్నీ... అందాన్నీ సుతారంగా సవరించుకుంది - ఆ నవ్వే ఒక్కోసారి నాకొంప ముంచుతుంది - నా నిక్కచ్చితనాన్ని నిర్వీర్యం చేసి ఆ కొనగోటితోనే నన్ను శాసించే ప్రయత్నం చేస్తుంది.

"నా అభిప్రాయాలు నావి... నమ్మకాలు నావీ... పోనీ... నా ఇష్టం అనుకోండీ... అబ్బో... నాకు వంటింట్లో పనుంది..."! విసవిసా నడిచిపోయింది.

నేను పిల్లిలాగా 'ఆగది'లోకి తొంగిచూశాను. ఇది రోజూ నా క్రమం తప్పని కార్యక్రమమే... సాధారణంగా ఈ గదిలో నాకేం పని పడదు. అవసరం పడదు. రావడం కూడా ఇదుగో ఈ సమయంలోనే - గది అంతా ఖాళీగానే వుంటుంది. అయితే ఒక మూలన మాత్రం కాస్తంత ఎత్తయిన అరుగు... అట్టహాసం... ఆ మసక మసక చీకట్లో చాలా ప్రకాశవంతంగా మా ఆవిడ వెలిగించిన దీవన్తంభాల కాంతులు వెలిగిపోతున్నాయి. నన్నని అగరువత్తుల వాసన... రోజూలాగే ఆనాడు మాత్రం నిట్టూర్పు విడిచి సమయం వృధా చేయకుండా 'పని'లో పడి కళ్ళు రిక్కరించి చూశాను. ప్రయోగం గదా!

అబ్బో... ఆ గద్దె మీద ఎన్ని విగ్రహాలు! రాముడు... లక్ష్మణుడు... విష్ణుమూర్తి... ఆంజనేలుగారు... సీతమ్మ... వినాయకుడు... పార్వతీ పరమేశ్వరులు... కుమారస్వామీ... విశ్వామిత్రుడు కావచ్చు.. ఓ పాతిక వరకు వివిధ లోహాలతో... గంధం కర్రతో... రాతితో మలచినవీ... చిన్నవీ.. పెద్దవీ... ధగధగ మెరిసేవీ.. మకిలిబట్టి మసిబారినవీ... పాతబడినవీ.. విస్తారమైన 'భక్తిభావం' ఆ మూల నిండా దట్టంగా వ్యాపించి వుంది.

ఈ మొత్తం వ్యవహారంలో చాలా వదిలంగా వీటన్నింటినీ సేకరించిన ఖ్యాతి మా శ్రీమతిది కానేకాదు. అది నిజం! అసలు ఈ 'ఆస్థి' కంతటికీ వారసురాలు మా ఆవిడే అయినా అసలదంతా చనిపోయిన మా నాయనమ్మది! ఆవిడదంతా అదో తరహా (ఆవిడ బాల్యం నాకు తెలిసే అవకాశం ఎంత మాత్రం లేదని గమనించ ప్రార్థన) నాకు బాగా తెలిసిన నాటి నుండీ... ఆవిడ వృద్ధాప్యపు దశలో విపరీతంగా చిన్నా చితకా తీర్థయాత్రలూ అవీ చేసి, జాతరలు తిరిగి... సేకరించిన సంపద అది! అదుగో - ఆవిడ్నుంచి



ఈవిడగారు ఆ సంపదనూ... హక్కుల్నీ అందుకుని రోజూ ఉదయమే కచ్చితంగా ఓ అరగంట ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తుందన్న

మాట!

అక్కడ నేను కళ్ళు చికిలించి చీకట్లోకి చూసి నివ్వెర పోయి 'కెవ్వు'న కేక కూడా వేశాను. వెంటనే అథాటున ఆ గద్దె మీద నుండి ఒక స్తూపాకారపు వస్తువునందుకుని 'రుక్కూ... రుక్కూ" అని హడావుడిగా అరుచుకుంటూ వంటింట్లోకి జొరబడ్డాను. ఆవిడ వంటల్ని ఘుమఘుమ లాడించే ప్రయత్నంలోనే సుతారంగా సన్నని సినిమారాగం కూడా తీస్తుంది - నా హడావుడిచూసి తేలిగ్గా ఓ చప్పరింపు చప్పరించింది. అది ఆవిడకు అలవాటే!

"రుక్కూ.. రుక్కూ.. కాస్త దీన్ని చూడు!"

''నేను చూసేదేంటి? మీరు చూస్తున్నారుగా!"

"అది కాదే... 'ఇది' - ఇదేంటని నీ ఉద్దేశం?"

అపుడు కాస్తపనాపి వెనక్కి తిరిగి చూసి తీరిగ్గా కనుబొమలు చిట్లించింది.

"అవునూ - దాన్ని 'తగునమ్మా' అని అక్కడ్నుండి తీసింది చాలక వంటింట్లోకి నాకు తెచ్చి చూపించడంలో మీ ఉద్దేశం...

తర్వాత తనివితీరా పగలబడి నవ్వడం... విరగబడడం నా వంతయ్యింది! చాలా సేపు నవ్వి నేను అలిసిపోవడం... ఆవిడ సీరియస్సవడం వెంట వెంటనే జరిగి పోయాయి - తెగేదాకా లాగడం మంచిది కాదు.

"అర్ధరేగానీ... ఈ బరువైన కర్రముక్క ఎంతకాలం నుండి తమ పూజలందుకుంటుందండీ - అంటే ఇది 'మీ' సేకరణలోని భాగమా... మా నానమ్మగారి సంపదలో భాగమా? ఆ తాలూకా....

'తాలూకా లేదు - మండలం లేదు గానీ... ఏంటీ... అది శివలింగం గదా... మీ నానమ్మ రోజుకు రెండుసార్లు పూజలు చేసేది... నయం... నాకు ఒక్కసారికే అవకాశం చిక్కుతుంది...' మల్లెలు విచ్చుకునే ముందు వాటిని కవ్వించే నవ్వోటి! నేను మాత్రం మళ్ళీ ఒక అర నిమిషం పగలబడినవ్వి "ఓరి వెర్రి మొహోల్లారా... ఇన్ని రోజుల్నుండి నేనైతే చూడలా.. వీలు పడలేదు.. ఇది... ఇది...(పగలబడి..) నాటకాల పోటీల్లో నాకు 'ఉత్తమ ప్రయోక్త' అవార్డు సిల్వర్ కప్పు తాలూకు - క్రింది భాగం తాలూకు చెక్కముక్క... పై కప్పు నా అవసరాలకు కనికరించింది- ఇది కాస్తా నీ పూజలకు నోచుకుంది. చాలాకాలం నుండి,... మా నానమ్మ నుండీ... నీకూ నాకూ ముడిపడ్డ క్షణం నుండీ... నుండీ... (పగలబడి ఎక్కువగా విరగబడడం ఎందుకో చాతకాలేదు)

రుక్కు మొహంలో రంగులు మారాయో... ముక్కుపుటాలు ఎగిరిపడుతున్నాయో గమనించే అవకాశం చిక్కడం లేదు.

"నిజమా... నిజమేనా...?" తడారిన గొంతుకలో అనడం మాత్రం వినిపించింది.

"నిజమేనమ్మా.. విషయం చెప్పాను..."!

కోర్టులో బంట్రోతులా నిశ్శబ్దం పాటించాను.

అంతే! చివాలున నా చేతిలో నుండి తన పొడవాటి అందమైన చేత్తో దాన్ని లాక్కోడం... రివ్వున బలంగా బయటకు గిరాటెయ్యడం ఓ క్షణంలో జరిగిపోయాయి -

తర్వాత అంతా మామూలే! మళ్ళీ సినిమారాగం లలిత లలితంగా అందుకుని కోడికూర కలియ బెట్టడంలో మునిగిపోయింది. ఓసారి నిరుత్తరంగా వుండిన నా మొహంలోకి చిలిపి నవ్వును కూడా విసిరింది. నేను బయటకు వచ్చి సిగరెట్టు వెలిగించి చూశాను- అక్కడ స్నానాలగది పక్క నీటి తొట్టె... అంట్లూ అవీ కడిగే స్థలంలో... బురదలో మురికిలో అది పడుంది.

"ఇంకానయం... ఇన్ని రోజుల తర్వాత ఇవాళైనా చెప్పారు. అయినా మీరు రోజూ దొంగపిల్లిలా 'గది'లోకి తొంగి చూస్తూ నాకు మాటమాత్రంగానైనా ఈ విషయం చెప్పొచ్చుగదా... పోన్లే... ఇవాళైనా చెప్పారు... సంతోషం..."

అదీ! ఆ రోజు అట్లా గడిచిపోయింది. మళ్ళీ ఈ విషయం గురించిన ప్రస్తావన మరో పక్షం రోజుల దాకా రాలేదు. నా పనీ.. ఆవిడ పని భారం... అలాంటి అవకాశం ఇవ్వనే లేదు.

"మీరు చాలా మంచి వారండీ!"

''ఎందుకూ... కొత్త చీర కొంటానన్నందుకా? నిన్న రోజూ తీరిగ్గా ఓ అరగంట పూజలకు సహనంగా కేటాయిస్తూ నేను చికాకు పడనందుకా?"

మా ఆవిడ నా వంక గుర్రుగా చూసింది!

"మీ ఉద్దేశం ఏంటో నాకర్థం కావడం లేదు. పైగా ప్రజాస్వామ్య ప్రియులాయిరి! ఒకటి మాత్రం నిజం... నా సమస్యలకు 'ఈ' నేను చేస్తున్న పనివల్ల పరిష్కారం దొరికి తీరుతుందీ... అదే అసలు మార్గం అని నేను నమ్మనంత కాలం... దానివల్ల నాగ్గానీ.. మీగ్గానీ... మరెవరిగ్గానీ ఎలాంటి అభ్యంతరం ఎందుకుండాలో... ఎందుకు వుంటుందో నాకర్థం కాదు!"

ఆవిడ అన్నమాటల తీరుకు... వాటిలోని తికమకకు... దాన్లోని వాడియైన విరమణకు నేను తికమకపడ్డాను... ఎంతైనా పుస్తకాల పురుగు గదా!

ఆవిడ అటు తిరిగి దుప్పట్లో ముడుచుకున్న తర్వాత నాకు నిద్ర పట్టక ఆలోచనల్లో పడ్డాను - మెదడంతా పోటెత్తినట్లయ్యింది!

రుక్మిణి చెప్పింది చాలా సమంజసంగానే వుంది. పూజల పట్ల... మత విశ్వాసాల పట్ల ఇంత నిక్కచ్చి అభిప్రాయం గల భార్య దొరకడం నా అదృష్టమేనా? కానీ... కానీ.. ఇవుడు నేను చెపుదామనుకుంటున్న 'అసలు' విషయం గానీ ఆవిడ వింటే ఏమంటుంది? తిట్లకు లంకించుకుంటుందా? చీపురు అందుకుంటుందా? అసలింతకీ ఈ విషయం చెప్పాలా... వద్దా... చెప్పాలా... వద్దా...

అసలు విషయం చెప్పకుండా ఊర్కోడం అన్న ఆలోచన ఆవిడ వ్యక్తిత్వం ముందు నన్ను అతి చిన్న మరుగుజ్జును చేసి పారేస్తుంది?

చెబితే-

అది కచ్చితంగా నా అల్పత్వాన్నీ.. ఇంతకాలం నేను వల్లించే నా ప్రజాస్వామ్య సూత్రాల్నీ అవహేళన చేసినట్లవుతుందేమో... నా నటనా ప్రావీణ్యం... డైలాగుల పొందికా... సన్నివేశం గుర్తుకు వచ్చాయి.

తపన... మధన... రెండుమూడు సిగరెట్లు కాల్చాను. మెదడంతా బాగా వేడెక్కిపోతుంది.

అవునూ... నేను చెబుదామనుకుంటున్న విషయమంతా మదిలో మెదిలే సరికి నేను హతాశుడ్ని కావడమే గాకుండా... ఆ బురదలో... గబ్బు వాసనలో ఈ పాటికే కాస్తంత చివికిపోతున్న ఆనాటి 'వస్తువే' మదిలో తళుక్కుమని మెదిలింది.

అది... 'అది' దాన్ని మా నాయనమ్మ కాశీ నుండి అత్యంత భక్తిగా తెచ్చుకున్న... అమూల్యమైనదిగా ఆ గదిలో పదిలపరచుకున్న గంధపు చెక్కతో ప్రత్యేకంగా తయారు చేసిన పరమశివుడి ప్రమాణమైన లింగాకృతి అదే అని ఎట్లా చెప్పను?

చెబితే ఆవిడ ఏమంటుంది?

తన విశ్వాసానికీ... ప్రజాస్వామ్య పద్ధతిలోనే నేను చేసిన పరిహాసానికీ 'ముడి' ఎట్లా పెడుతుందీ? చెప్పాలా? వద్దా?.? ★

మిరియాల రామకృష్ణ

పదో తరగతి కోసం

నేనో వాచ్‌మెన్ కొడుకుని. మా నాన్న ఇంజనీరింగ్ కాలేజీలో వాచ్‌మెన్‌గా పని చేసి రిటైరై పోయాక నేను కళ్లు తెరిచాను. అప్పటివరకు ఇంట్లో సరిగ్గా ఉండేవాడ్ని కాదు. పోనీ మా నాన్న నన్ను శ్రద్ధగా చదివించాడా అంటే ఆ చదువు నాకు వంటబట్టింది కాదు. స్కూలుకెళుతున్నానని చెప్పి కూలికి వెళ్ళిపోతూ ఉండేవాడ్ని. అప్పుడప్పుడూ స్కూలుకు వెళ్లేవాడ్ని.

తొమ్మిదో తరగతి దాకా మా నాన్న నన్ను పట్టించుకోలేదు. పదో తరగతిలో నా బండారం బైటపడి పోయింది. నేను ఫెయిలయ్యానని తెలిసి మా నాన్న బెంగెట్టుకున్నాడు. పాసయితే ఏ ఇంజనీరుగారికో చెప్పి ఉద్యోగం ఇప్పించి ఉందునంటూ నీరుగార్చాడు.

'కూలీ చేసుకుని బ్రతుకుతాను. నాకు పెళ్లి చేసేయ్' అన్నాను నేనే. "నీకిప్పుడు పిల్లనెవరిస్తారు? రోజూ కూలీకెళ్లి రెండేళ్లలో ఓ పదివేలు సంపాదించగల్గితే నాకు తృప్తిగా ఉంటుంది' అన్నాడు మా నాన్న.

కానీ నన్ను కూలీగా తీసుకోడంలో మేస్త్రీగారికి ఇబ్బందిగా ఉండేది. నాకు పెద్ద బలం లేదు. సన్నంగా ఈశురోమంటూ ఉండేవాడ్ని. ఇటుకలు మోస్తూ ఓసారి పడిపోయాను. ఇటుకలు ముక్కలు చెక్కలు అయిపోతే, ఆ డబ్బుకింద ఆ రోజు కూలిని మేస్త్రీ ఎగ్గొట్టేశాడు.

ఇంటి పనులు చేయాలని తీర్మానించుకుని, చిన్న గునపం పట్టుకుని కొత్తగా కట్టిన ఇళ్లకు వెడితే, మొక్కలకు నీళ్లు తోడడం, కలుపు తీయడం, గార్డెను కత్తిరించడం లాంటి పనులు దొరికేవి.

ఓ రిటైర్డు ప్రిన్సిపాల్ గారు నన్ను బాగా ఆదరించాడు.

"నీ పేరేమిటి? మీరెవరు?"

"నా పేరు తెలుగు రాముడు. మేం ఆది ఆంధ్రులం"

"తెలుగు రాముడంటా వేమిటి? అదేం పేరు"

"మా ఇంటిపేరు తెలుగు వాళ్లండీ"

"మీ ఇల్లెక్కడ?"

"ఆ చర్చి పక్కనేనండి"

"నువ్వు రామాలయాని కెడతావా? చర్చి కెడతావా?"



"రామాలయానికే వెడతాను. మేం ఆంధ్రులం కదా! అందుల్లో మొట్ట మొదటి ఆంధ్రులం."

"అవునవును ఆది ఆంధ్రులు కదా"

"మీ నాన్న రిటయిరైపోయి ఏం చేస్తున్నాడిప్పుడు?"

"నాకు పరీక్ష పెట్టాడు. రెండేళ్లలో పదివేల రూపాయలు సంపాదిస్తే వివాహం చేస్తానని"

"శుభం"

* * *

రిటైర్డ్ ప్రిన్సిపాలు గారు నాకో ఉత్తరం ఇచ్చి తనకు తెలిసిన ఓ హైస్కూలు హెడ్మాస్టరుగారికి చూపించి రా అన్నారు.

ఆ కవరు అంటించేసి ఉంది. అందులో ఏం రాశారో నాకు తెలియదు. అయినా నాకెందుకు?

నేను హెడ్మాస్టారింటికి వెళ్లి ఉత్తరం అందజేశాను.

"నీ పేరేమిటి?"

"తెలుగు రాముడు"

"నీకెన్ని సంవత్సరాల వయసుంది?"

"ఇప్పుడు 23 సంవత్సరాలు"

"అయితే నువ్వు ఏ సంవత్సరంలో పుట్టావో చెప్పగలవా?"

"ఎందుకు చెప్ప లేనండీ!...2002 నుంచి 23 ఏళ్లు తీసేస్తే... మార్చి 30న పుట్టానండీ"

"కూచో ఈ ఉత్తరం చూసి. నిన్ను పంపిస్తాను"

* * *

హెడ్మాస్టారు నన్ను స్కూలు నుంచి టి.సి. తెచ్చుకోమన్నారు. టి.సి. సంపాదించి తెచ్చి ఆయనకిచ్చేశాను.

"మా స్కూలులో నిన్ను వాచ్‌మెన్‌గా వేసుకుంటాను. నెలజీతం వెయ్యి రూపాయిలయినా నేను నీకు ఇచ్చేది మాత్రం అయిదొందలే. తతిమ్మా అయిదువందలూ ప్రిన్సిపాలుగారికిస్తాను" ప్రిన్సిపాలుగారు అంటే మీ రిటైర్డ్ ప్రిన్సిపాలుగారన్నమాట. ఆయన నీకు రెండేళ్ల తర్వాత పదివేల రూపాయలూ ఇస్తారు. మీ నాన్న కిచ్చి సంతోషపెట్టు. అయితే ముందుగా మీ నాన్నకు ఈ సంగతంతా చెప్పకు"

హెడ్మాస్టరుగారు చెప్పిన పాయింటంతా నాకర్థమయింది. రిటైర్డు ప్రిన్సిపాల్ గారికి నా మీదంత అభిమానమెందుకో అర్థం కాలేదు.

నేను న్యూ ఆంధ్రాస్కూలులో వాచ్‌మెన్‌గా కుదురుకుని పని చేస్తున్న టైంలో నాకు ప్రపంచం బాగా అర్థమయింది.

"ఈ పాపలూ బాబులూ చదువుకుంటున్నట్లు నాకు పెళ్లయ్యాకా పుట్టే పాపల్నీ బాబుల్నీ చదివించుకోవాలి. ఓ పాపా, ఓ బాబూ చాలు నాకు"

* * *

"తెలుగు రాముడూ! నీవు హైస్కూలులో వాచ్‌మెన్‌గా చేరి రెండేళ్లయిపోయింది."

"అవునండీ! నేనూ లెక్కచూసుకుంటూనే వున్నాను. రెండు జనవరులు ఎగిరిపోయాయి. నాకు పదివేలూ ఇస్తారాండీ!"

రిటైర్డ్ ప్రిన్సిపాలుగారు నవ్వుతూ "నెలకు అయిదు వందలు నాకు హెడ్మాస్టరు ఇచ్చి బాంకులో వేయమన్నారు. నా పేరనే బాంకులో వేశాను. నీకు చెక్కురాసి ఇస్తున్నాను. తీసుకెళ్ళి మీ నాన్న కిచ్చేయి"

నేను ఆ చెక్కు కళ్లకద్దుకుని, అందులో పదిహేనువేలు రాసి ఉండటం చూశాను.

నాకప్పుడు లెక్కలు బాగా అర్థమయ్యాయి. నేను ఈ మారు పదోక్లాసు ఈజీగా పాసవ్వనా? అనుకున్నాను.

"నాన్నా నేను పదిహేను వేలు చెక్కు తెచ్చాను. నాకప్పుడే పెళ్లి చేయవద్దు. నేను పదో తరగతి ఈ మారు పాసయిపోతాను" అన్నాను. నాన్న నన్ను కౌగిలించుకున్నాడు. ★